జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
ఈ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 16 సంచిక 40 విశాఖపట్నం సోమవారం 02 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00



# అంబేద్కర్, పూలే ఆశయాలే..

# మాస్టర్ కీ ఛానల్ లక్ష్యం

## స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు







# అంతా రెడీ..

## విజయదశమికి ఛలో విశాఖ.. ఈ నెల 23న సీఎం జగన్ గృహ ప్రవేశం..

అమరావతి: విజయదశమికి ఛలో విశాఖ.. ముహూర్తం ఫిక్సైంది. పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇక మిగిలింది కేవలం మరో మూడు వారాలే. దీంతో అధికారులు అన్ని పనులను పూర్తిచేస్తున్నారు. దసరా పర్వదినం రోజున సీఎం జగన్ విశాఖపట్నంలో గృహప్రవేశానికి సిద్ధమవుతున్నారు. మరో మూడువారాలకు మించి సమయం లేకపోవడంతో తాడేపల్లి నుంచి క్యాంప్ ఆఫీసు షిఫ్టింగ్‌కి రెడీ చేస్తున్నారు. ఈ నెల 23న గృహ ప్రవేశానికి ముహూర్తం కూడా ఖరారైంది. 24 నుంచి సీఎం జగన్ వైజాగ్ క్యాంప్ ఆఫీస్ నుంచి పాలన కొనసాగించనున్నారు. దీంతో యంత్రాంగం కూడా అంతే స్పీడ్‌తో కదులుతుంది. విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డులోని.. రుషికొండపై ఏపీ టూరిజం శాఖ శ్రద్ధ పెట్టి కడుతున్న కాంప్లెక్స్‌లోనే సీఎం నివాసం ఉండబోతున్నారు. సీఎం మాత్రమే కాదు.. అనుబంధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులంతా ఇక్కడినుంచే కార్యకలాపాలు నిర్వహిస్తారని ఏపీ సర్కార్ ఇప్పటికే చెప్పేసింది. సీఎం విశాఖ పాలనపై ఎంపీ విజసాయిరెడ్డి సైతం తాజాగా స్పందించారు.

**సీఎం హౌస్ పనులను పరుగులు పెట్టిస్తున్న టీడీసీ ఎండీ**

టైం దగ్గర పడుతుండడంతో రుషికొండపై సీఎం క్యాంపాఫీసు నిర్మాణాన్ని వేగవంతం చేసింది టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్. కార్పొరేషన్ ఎండి కన్నబాబు తరచూ విశాఖలో పర్యటిస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డిఇసి ఆధ్వర్యంలో పనులు వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్నాయని చెబుతున్నారు అధికారులు.

(మిగతా 2లో..)

హైదరాబాద్, అక్టోబర్ 01, ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్, పూలే ఆశయాలే మాస్టర్ కీ ఛానల్ లక్ష్యాలని, రాజ్యాధికారం కోసం బహుజనుల గొంతుకవుతుందని పూలే , అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ ఛైర్మన్ స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డిక్కీ కార్యాలయం లో మాస్టర్ కీ చానెల్ జనరల్ బాడి సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశయాలు అందరికీ ఉంటాయని, వాటిని అమలు పరచడం కోసం కృషి చేస్తేనే ప్రతిఫలం వస్తుందన్నారు. ఆశయాలు నెరవేర్చడం అంటే ఉరి కంభం ఎక్కడం కంటే కష్టమైన పని అని ఆనాడే అంబేద్కర్ చెప్పారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మీడియాను మొత్తం ఒక కులానికో, మతానికో అనుబంధంగా ఉండేలా పరిమితం చేశారని, పేద ప్రజల సమస్యలు , వాటి పరిష్కారం కోసం పాటుపడే మీడియా ఛానల్ ఒక్క మాస్టర్ కీ మాత్రమే అని అన్నారు. అగ్రకులాలకు పరిమిత మైన మీడియాను బహుజనులందరికి మాస్టర్ కీ అందుబాటులోకి తెచ్చిందన్నారు. బహుజనుల ఐక్యతకు, బహుజన సమస్యల పరిష్కారం కోసం మాస్టర్ కీ నిర్విరామంగా పనిచేస్తూనే ఉంటుందన్నారు. మాస్టర్ కీ ఛానల్ లో భాగస్వాములు అయిన వారు ఎవరూ నష్టపోకుండా చూసేందుకే షేర్ లను ఏర్పాటు చేసి పబ్లిక్ ఇష్యూ కి వెళ్ళామన్నారు. వికేంద్రీకరణ పద్దతిలో నియోజకవర్గాల వారీగా బహుజనులను యజమానులుగా చేస్తున్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ అన్నారు. కోవిడ్ సమయంలో కూడా తట్టుకుని నిలబడిందని, ఈ బహుజన యజ్ఞం ఆగదని, ఇది ముమ్మాటికీ నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుందన్నారు.

**మన ఆలోచనా విధానం తోనే ఏదైనా సాధ్యం**

మన ఆలోచన విధానాలతోనే ఏదైనా సాధ్యం అవుతుందని మాస్టర్ కీ ఛానల్ నూతన సిఈఒ నీలం రాంబాబు నాయుడు పేర్కొన్నారు. స్నేహ గ్రూప్ లో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్న ఆయన మీడియా అంటే ఫోర్త్ ఎస్టేట్ గా అందరికి సుపరిచితమే ఐనా మిగతా మూడు స్థంబాలు పటిష్టంగా(మిగతా 3లో..)

# జగన్‌ను తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి

## ముఖ్యమంత్రిగా అవకాశం వస్తే తప్పకుండా స్వీకరిస్తా

## జనసేన-టిడిపి కలిపి పనిచేస్తాయి

## 4వ విడత వారాహి విజయయాత్రలో పవన్‌కల్యాణ్




మోపిదేవి (కృష్ణా జిల్లా):ఒక అవకాశం ఇవ్వండి అని పాద యాత్రలో ముద్దులు పెట్టి మురిపింపజేస్తే నమ్మిన ప్రజలను దెయ్యంలా పట్టిపీడిస్తోన్న జగన్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. నాలుగో విడత వారాహి విజయ యాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం కృష్ణా జిల్లా అవనిగడ్డ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో ప్రజలను ద్దేశించి ఆయన ప్రసంగించారు. సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులను, మద్యపాన నిషేధం అమలు చేస్తానని మహిళలను, మెగా డిఎస్‌సి ప్రకటిస్తానని ఉపాధ్యాయ అభ్యర్థులను, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తానని నిరుద్యోగ యువతను జగన్ మోసగించారని విమర్శించారు. ముఖ్యమంత్రి అవకాశం వస్తే తప్పకుండా స్వీకరిస్తానని, సమర్థవంతంగా సుపరిపాలన అందిస్తానని అన్నారు. జగన్ పదేపదే మాట్లాడే 'వై నాట్ 175 కాదు... ఈసారి వచ్చేది 15 స్థానాలు మాత్రమే. చూసుకోండి' అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన-టిడిపి కలిసి పని చేస్తాయని, మార్పు కావాలని కోరుకుంటే వెసిపిని తరిమి కొట్టడమే మన కర్తవ్యం కావాలని అన్నారు. జగన్ తన మంత్రివర్గాన్నంతా ఒకే సామాజిక తరగతితో నింపేయడం, కేవలం కాపు సామాజిక నాయకులతో నన్ను తిట్టించడం, నా సినిమాలను ఆపేయడం వల్ల నాకు ఏమీ నష్టం లేదన్నారు. తనకు డబ్బు మీద ఆశలేదని, వైసిపి వారు ఎన్ని తిట్టినా ధైర్యంగా ఎదుర్కొంటానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేసిన జగన్... 3.88 లక్షల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి డ్రాప్ అవుట్ అయ్యేలా చేశారని విమర్శించారు. రాష్ట్రం నుంచి వలసలు పెరిగాయని, ఈ ఘటన జగన్‌దేనని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే చేపట్టి తద్వారా వచ్చిన గణాంకాలను తాను చెబుతున్నానని తెలిపారు.

# బీజేపీ కీలక సమావేశం..

## ఖరారు కానున్న 2 రాష్ట్రాల అభ్యర్థులు




(మిగతా 3లో..)

# చంద్రబాబుకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది

ఢిల్లీ: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై న్యాయస్థానాల్లో తప్పకుండా న్యాయం లభిస్తుందని టీడీపీ యువనేత నారా లోకేష్ స్పష్టం చేశారు."న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది. చంద్రబాబు తప్పు చేయకున్నా.. ఇన్ని రోజులు జైల్లో ఉండటమే బాధగా ఉంది. దీనిపైన ఖచ్చితంగా జాతీయ స్థాయిలో తప్పకుండా చర్చ జరగాల్సిందే. రాజమండ్రి జైలులో చంద్రబాబును చూసి తట్టుకోలేక పోయా. సీఎంగా ఆయన ప్రారంభించిన బ్లాక్‌లోనే ఆయనను ఉంచడం బాధేసింది. చేయని తప్పుకు జైలుకు పంపితే ఇంకెవరైనా రాజకీయాల్లోకి వస్తారా. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలకు సేవ చేయడానికి నీతిమంతులు రాజకీయాల్లోకి రారు. తెలుగుదేశం ఏనుగు లాంటిది. పరిగెత్తడం మొదలుపెడితే ఆగదు. అధికారంలోకి రాగానే తప్పు చేసిన అధికారులపై న్యాయవిచారణకు ఆదేశిస్తాం. రెడ్ డైరీ తో పాటు రెడ్ ఫోన్ కూడా సిద్ధమవుతోంది. సైకో జగన్ ఆటలు ఎంతో కాలం సాగవు. ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయి. జగన్ పై ప్రజలు కసితో ఉన్నారు. చంద్రబాబుకు క్రెడిబిలిటీ ఉంది కాబట్టే ప్రజలంతా కదిలి వస్తున్నారు. నిరసన వ్యక్తం చేస్తున్నారు. నిరసనల్లో టీడీపీ వాళ్ళ కన్నా సామాన్య ప్రజలే ఎక్కువగా ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలు నిరసన తెలుపుతున్నారు. ఒక్క ఆధారం కూడా చూపకుండా చంద్రబాబును జైల్లో పెట్టడమే నా మనస్సును బాధిస్తోంది. ప్రజాగ్రహం



చూసి సైకో జగన్ కి వణుకు పుడుతోంది. శాంతిభద్రతలను కాపాడే పార్టీ తెలుగుదేశం పార్టీ. అందుకే శాంతియుతంగా నిరసన తెలుపుతున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే హెరిటేజ్ ఆస్తులు పెరిగాయి. 4న విచారణకు హాజరు అవుతా. వాళ్ళు అడిగిన వివరాలన్నీ ఇస్తా. తప్పు చేయనప్పుడు నేను ఎందుకు భయపడాలి. త్వరలో టీడీపీ జనసేన కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేస్తాం." అని లోకేష్ అన్నారు.





24/7 శాటిలైట్ ప్రసారాలు అతి త్వరలో

'స్నేహ, మాస్టర్ కీ' జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు ఆహ్వానం

ఎనిమిదేళ్ళ సుదీర్ఘ ప్రయాణం నేర్పించిన గుణ పాఠాలను మననం చేసుకుంటూ, సామాన్యుడి సంక్షేమం కోసం ప్రారంభించిన 'స్నేహ' సంకల్పాన్ని సామాన్యుడి స్వేచ్ఛకు సంకేతం 'మాస్టర్ కీ' గా ముందుకే కొనసాగించాలన్న ధృడ నిశ్చయంతో, నిర్దుష్టమైన ప్రణాళికతో 24/7 శాటిలైట్ ప్రసారాలను అతి త్వరలో మీ ముందుకు తెస్తున్నామని తెలియజేయుటకు చాలా సంతోషిస్తున్నాము.

అలాగే మా కుటుంబ సభ్యులుగా ఇంతకాలం మీరందించిన తోడ్పాటును మేము ఎన్నటికీ మరిచిపోలేము. ఇకపై కూడా మీ సహాయ సహకారాలు యదావిధిగా కొనసాగాలన్న ఉద్దేశ్యంతో ది. 02-10-2023న జరిగే పాత్రికేయ భాగస్వామ్య సదస్సుకు మిమ్ములను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. కర్తవ్య నిర్వహణలో మీరు.. కార్యదక్షతతో మేము ముందుకు కొనసాగేందుకు ఇది మరో సంకల్పం.. మహా సంకల్పం..

- 'స్నేహ, మాస్టర్ కీ' యాజమాన్యం

వేదిక : తెలంగాణ ఆర్య వైశ్య భవన్ చింతలబస్తీ, హైదరాబాద్.
సమయం : ఉ॥ 10 గంటల నుండి సా॥ 5 గంటల వరకు

మరిన్ని వివరాలకు సంప్రదించండి :
9052116405 న్యూస్ కో-ఆర్డినేషన్
9701430097 ఇన్‌పుట్ ఎడిటర్

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 1: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు తో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేపించి గ్రామంలో పలు ప్రదేశాలలో జరిగిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పై అవగాహన కల్పించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియ జెస్తున్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మర్రి ఆషా, సెక్రటరీ పి వెంకటేశ్వర రావు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : వయోవృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గవర్నర్ పేటలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వృద్ధాప్యమంటే భావితరాలకు అనుభవాల నిధి అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. జీవిత చక్రంలో వృద్ధాప్యం ఒక వరం అని అది శాపంగా మారకుండా సమాజంలో ప్రతి ఒక్కరు వృద్ధులను గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా నేటి యువతీయవకులు వృద్ధులు అనుభవాలతో చెప్పే అంశాలను ఆచరిస్తూ తదనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. మరోవైపు ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ రంగాలలో సేవలు అందించిన సీనియర్ సిటిజన్ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అంతా రెడీ..

(మొదటి పేజీ తరువాయి)

ఎట్టి పరిస్థతుల్లోనూ దసరా నాటికి సీఎం గృహ ప్రవేశం జరగాలన్నది నిర్ణయంగా తెలుస్తుంది. ఈ నెల 15కల్లా సీఎం ఇంటి పనులు పూర్తిచేసి సెక్యూరిటీ విభాగానికి అప్పగించాలి. కానీ.. మరికొంత టైమ్ కావాలి.. 20వ తేదీకి పక్కాగా పూర్తి చేస్తామంటోంది నిర్మాణ సంస్థ డిఇసి

**కార్యాలయాల నిర్వహణకు 50 ఇళ్లు అద్దెకు..!**

ప్రస్తుతానికి ఇంటీరియర్ వర్క్స్, దర్వాజాలు, ఇతర ఫినిషింగ్ టచెస్ జరుగుతున్నాయని, రేపో ఎల్లుండో ల్యాండ్ స్కేపింగ్ పనులు కూడా ప్రారంభమౌతాయని చెబుతున్నారు. ఇప్పటికే 8 కోట్ల రూపాయలతో కాంపౌండ్ వాల్, 4 కోట్లతో బ్యూటిఫికేషన్ పనులకు టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయింది. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసు ఒక్కటే కాదు.. అనుబంధంగా ఇతర కార్యాలయాల నిర్వహణకు మరో 50 ఇళ్లను విశాఖ బీచ్ రోడ్డులో అద్దెకు తీసుకున్నారు అధికారులు. వాటిని ఆధునీకరిస్తున్నారు. జిల్లా కలెక్టర్, విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ ఇదే పనిమీద బిజీగా ఉన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం విశాఖపట్నం షిఫ్ట్ అవుతున్న తరుణంలో భద్రతకు సంబంధించిన చర్యలను కూడా ప్రారంభించారు. సీఎం క్యాంప్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## మెడికల్ డేటాకు భద్రత కల్పించాలి : సిఎం జగన్ కు సిపిఎం లేఖ

విజయవాడ : మెడికల్ డేటాకు భద్రత కల్పించాలని సిఎం జగన్ కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు లేఖ రాశారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమాచారం ఆధారంగా ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అవసరమైన మందులు సరఫరా చేయాలని కోరారు..వైద్యుల్ని, సిబ్బందిని సమకూర్చాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్ని ఆధునీకరించి అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ కార్యక్రమం ప్రచారార్భాటంగా మిగిలిపోతుందని తెలిపారు. ప్రజల నుండి సేకరించే డేటాకు చాలా ప్రాధాన్యత ఉన్నదని వెల్లడించారు. ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ప్రభుత్వం సేకరించిన డేటా ప్రైవేటు వ్యక్తులు, కంపెనీల చేతికి పోయిన విషయం బహిరంగ రహస్యమేనని పేర్కొన్నారు. పౌరుల ప్రైవసీ దెబ్బ తినడమే కాకుండా డేటాను అమ్ముకుని కంపెనీలు కూడా లాభపడుతున్నాయని వెల్లడించారు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆరోగ్య డేటాకు పూర్తి భద్రత కల్పించాలని కోరారు. ఈ సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వ పథకమైన ఆరోగ్యసేతుకు అనుసంధానం చేస్తున్నారని తెలిపారు. అది అక్కడ నుండి ప్రైవేటు ఇన్సూరెన్సు, ఫార్మా కంపెనీలకు చేరే ప్రమాదం ఉన్నదని తెలిపారు.

## చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# ఆత్మీయ సమ్మేళనం సూపర్ సక్సెస్





తిరుపతి రూరల్, అక్టోబర్ 01 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి నియోజకవర్గం శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు తుడా ఛైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం తణపల్లి రోడ్డు, రామానాయుడు కల్యాణ మండపం నందు ఆదివారం ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన ఆరు మండలాలు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా టిటిడి ఛైర్మన్ భూమన్ కరుణాకర్ రెడ్డి, మంత్రి రోజా, ఎంపీ మిథున్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ మంత్రి రోజా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మోహిత్ ను ఆదరించాలని పిలుపునిచ్చారు. తండ్రికి తగ్గ తనయుడుగా మోహిత్ రాజకీయాల్లో రాణించాలని ఆశీర్వదించిన మంత్రి రోజా, అసాధ్యాలను సుసాధ్యం చేయగల సత్తా ఒక్క జగనన్నకు మాత్రమే ఉందన్న మంత్రి రోజా చెప్పారు. చంద్రగిరిలో చంద్రబాబు పుట్టినా, కుప్పంలో వరుసగా గెలిచినా ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. 75 ఏళ్లలో ఎప్పుడు జరగనంత అభివృద్ధి జగనన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. నాలుగున్నర ఏళ్లలో రూ.954కోట్లుతో ఎమ్మెల్యే చెవిరెడ్డి అభివృద్ధి చేయడం నిజంగా అభినందనీయమన్నారు. చిన్న వయస్సులో పెద్ద మనస్సు కలిగిన మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి రోజా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలన్న టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇది నా విజ్ఞప్తిగా అందర్నీ వేడుకుంటున్నానన్నారు. రాజకీయ రంగంలో నా శిష్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాది ముప్పై ఏళ్ల అనుబంధం అన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంతో కష్టపడి పైకి ఎదిగిన వ్యక్తి... కార్యకర్తగా జెండా మోసి ఈ స్థాయికి వచ్చారన్నారు. భాస్కర్ రెడ్డి నిబద్ధతను ముందుగా వెలికి తీసింది నేనే... అనుకున్న దానికంటే ఎక్కువగా పని చేస్తున్నాడన్నారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి ని గెలిపించడానికి అందరూ కృషి చేయండన్నారు. చంద్రబాబు సొంత నియోజక వర్గంలో పోటీ చేస్తున్నాడు ఆశీర్వదించండన్నారు. ఒక వైపు నాయకత్వ లోపంతో తెలుగుదేశం పార్టీ కొట్టు మిట్టాడుతోందన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయితే వాళ్ల పార్టీ నుంచి చిన్న పోరాటం కూడా జరగలేదన్నారు. బంద్ కు పిలుపునిస్తే చంద్రబాబు ఇంటిలోని వారు కూడా నిలవలేదన్నారు. తెలుగుదేశం పార్టీని ఎలా నడిపించాలో కూడా తెలియని, దిక్కు తోచని స్థితిలో ఆ పార్టీ ఉందన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత ఆ పార్టీ వాళ్లు గంటలు కొట్టి, డప్పులు వాయించడం, పెద్ద పెద్ద శబ్దాలు చేయడాన్ని చూస్తుంటే సంబరాలు చేసుకుంటున్నట్టు అనిపిస్తోం దన్నారు. సాధారణంగా విజయోత్స వాలు, సంబరాలు చేసుకునే సమయం లోనే ఇలాంటివి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేసి పబ్బం గడపటం వల్లే ఈ దుస్థితి ఎదురవుతోందన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయితే రాష్ట్ర మంతటా పోరాటాలు జరిగాయన్నారు. వైఎస్సార్ సీపీ ఉద్యమాల్లో నుంచి పుట్టిన పార్టీ. తండ్రి ఆశయ సాధన కోసం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. తనను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని తెలిసినా జగన్ దేనికీ భయపడని దీరోధాత్తుడన్నారు. ఈ సారి ఎన్నికల్లో చంద్రగిరి నుంచి భాస్కర్ రెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డి , తిరుపతి నుంచి నా తనయుడు అభినయ్ ఇద్దరూ, వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు, గెలిపించండన్నారు. భాస్కర్ రెడ్డి లాగే మోహిత్ రెడ్డి కూడా పట్టుదల కలిగిన వ్యక్తి. మోహిత్ కు బాసటగా నిలిచి గెలిపించండన్నారు. అదేవిధంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రెక్కలు కష్టం రాజకీయాల్లో మీద పైకి వచ్చిన వ్యక్తి, ఐదేళ్ల క్రితమే మోహిత్ రెడ్డి గొప్ప నాయకుడు అవుతాడని ఎమ్మెల్యే చెవిరెడ్డికి చెప్పానన్నారు. ఇప్పుడు ఇక్కడ వచ్చిన కార్యకర్తలు చూస్తుంటే నాకు మోహిత్ విజయానికి ఏ మాత్రం డోకా లేదనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శాసన సభలో అడుగు పెడితే చెవిరెడ్డి అన్న పాలనను మరో 50 ఏళ్లు చూడవచ్చునన్నారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని తప్పక గెలిపిస్తామని ఈ సభావేదిక నుంచి మాట ఇవ్వాలన్నారు. చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిలో కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న సంపూర్ణ సహకారంతో సంక్షేమ పథకాలను వంద శాతం ప్రజలకు చేరువ చేశానన్నారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.954కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రగిరిలో అభివృద్ధి జరగలేదన్న ప్రతిపక్ష పార్టీల నేతలక విజ్ఞప్తి చేస్తున్నా మీరు ఒక కమిటీగా వస్తే ఎక్కడ అభివృద్ధి జరిగింది అన్నది చూపించేందుకు సిద్దంగా ఉన్నాం అన్నారు.

ప్రజలకు మంచి చేయడం తప్ప చెడు చేయడం తెలియకుండా నా బిడ్డను పెంచాను. ఇప్పుడు మీ ముందుకు తీసుకొచ్చాను. మీకు నచ్చిన వ్యక్తిగా మీరు మెచ్చితే మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేని చేయండి.. పాలకుడుగా కాదు సేవకుడుగా పనిచేస్తాడన్నారు. తుడా ఛైర్మన్ చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ వయసులోనూ, రాజకీయాల్లోను మీ అందరికంటే చిన్నవాడిని, నాన్న చూపిన బాటలో నడుస్తూ మీ అందరికీ సేవ చేయాలని ముందుకు వచ్చాను. మీ బిడ్డగా మీ అందరి దీవెనలతో మీకు నచ్చిన విధంగా ముందుకు వెళతానని మాట ఇస్తున్నానన్నారు. జగనన్న స్ఫూర్తితో నాన్న గారి అడుగుజాడల్లో మీ అందరితో కలిసి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.

# జక్లైర్ - క్రిష్ణా నూతన రైల్వే మార్గాన్ని జాతికి అంకితం చేసిన నరేంద్ర మోదీ





హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: గౌరవనీయులైన ప్రధాని మంత్రి శ్రీనరేంద్ర మోదీ, ఈరోజు అనగా అక్టోబరు 01 2023న మహబూబ్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో జక్లైర్ – క్రిష్ణా ( మహబూబ్‌నగర్ – మునీరాబాద్‌లో భాగం ) మధ్య నూతన రైలు మార్గాన్ని జాతికి అంకితం చేశారు మరియు క్రిష్ణా రైల్వే స్టేషన్ నుండి కాచిగూడ వరకు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) మొట్ట మొదటి రైలు సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయ గవర్నర్, తెలంగాణ రాష్ట్రం డా. తమిళిసై సౌందరరాజన్ బీ గౌరవనీయులైన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు గౌరవనీయులు, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ పాల్గొన్నారు. వీరితోపాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో 13,500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులలో రోడ్డు, రైలు, పెట్రోలియం మరియు సహజ వాయువు మరియు ఉన్నత విద్య వంటి ముఖ్యమైన రంగాలు ఉన్నాయి .ఈ సంధర్భంలో శ్రీ నరేంద్ర మోదీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పండుగల సీజన్ వచ్చిందని మరియు నవరాత్రి పూజ ప్రారంభానికి ముందు “నారీ శక్తి వందన్ అధినీయం” బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం శక్తి పూజ స్ఫూర్తిని నెలకొల్పిందని నొక్కి చెప్పారు. ఈ ప్రాంతంలో జీవితాన్ని మార్చే రైలు మరియు రోడ్డు అనుసంధాన ప్రాజెక్టులకు నేడు శంకుస్థాపన చేయడం పట్ల గౌరవనీయులైన ప్రధాన మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి ఈ రాష్ట్రములో తయారయ్యే వస్తువులను ఓడరేవులకు తీసుకెళ్లేందుకు తెలంగాణ వంటి భూ–పరివేష్టిత రాష్ట్రానికి రైలు మరియు రోడ్డు అనుసంధానత ప్రాముఖ్యతను తెలియజేశారు. జక్లైర్ – క్రిష్ణా సెక్షన్ మధ్య నిర్మిస్తున్న రైల్వే లైన్ కూడా ఇక్కడి ప్రజలకు ఎంతో కీలకం కానుందని తెలిపారు . గౌరవనీయులైన ప్రధాన మంత్రి దేశంలోని అనేక కీలకమైన ఆర్థిక కారిడార్లు తెలంగాణ మీదుగా వెళ్తున్నాయని ఇవన్నీ రాష్ట్రాన్ని తూర్పు, పశ్చిమ తీరాలతో కలిపే మాధ్యమంగా మారనున్నాయని హైదరాబాద్ విశాఖపట్నం కారిడార్‌లోని సూర్యాపేట –ఖమ్మం సెక్షన్ కూడా ఇందుకు సహకరిచడంతోపాటు తూర్పు తీరానికి చేరుకోవడానికి సహాయపడుతుందని అన్నారు. అంతేకాకుండా, పరిశ్రమలు మరియు వ్యాపారాల లాజిస్టిక్స్ ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు .ప్రధాన మంత్రి తెలంగాణలోని పసుపు రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ పసుపు బోర్డు సరఫరా గొలుసుకు విలువ జోడింపుపై దృష్టి సారిస్తుందని రైతులకు మౌళిక సదుపాయాల మెరుగుదలకు సహాయం చేస్తుందని ఆయన నొక్కిచెప్పారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణతో పాటు దేశం మొత్తం పసుపు పండించే రైతులందరికీ ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఇంధనం మరియు ఇంధన భద్రత రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఇటీవలి పరిణామాల గురించి ప్రస్తావిస్తూ, పరిశ్రమలకే కాకుండా గృహావసరాలకు కూడా ప్రభుత్వం ఇంధనాన్ని భద్రపరిచిందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. 2014లో 14 కోట్లుగా ఉన్న ఎల్‌పీజీ సిలిండర్ల సంఖ్య 2023 నాటికి 32 కోట్లకు పెరిగిందని , ఇటీవల గ్యాస్ ధరలను తగ్గించడాన్ని కూడా ఆయన ఉదాహరణగా చెప్పారు. తెలంగాణలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది ఉద్యోగాల కల్పనకు దోహదపడే కృష్ణపట్నం – హైదరాబాద్ మధ్య మల్టీప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా గౌరవనీయులైన కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర సారథ్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందడుగు వేస్తోందన్నారు. మోడీ . గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం రైల్వేలు, రోడ్డు మార్గాలు, ఆరోగ్య రంగం ఇలా వివిధ రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించిందని, నేడు రూ. తెలంగాణలో 13,500 కోట్లతో ప్రారంభించడం జరిగిందని, ఇది మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాల రహదారి మరియు రైలు అనుసంధాన్ని మెరుగుపరుస్తుందని చెప్పారు. ఇటీవల గౌరవనీయులైన ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించిన 34 వందేభారత్ రైళ్లలో 3 రైళ్లను తెలంగాణకు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు .గౌరవనీయులైన ప్రధాన మంత్రి ‘37 కి.మీల మేర రూ. 500 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన జక్లైర్ – క్రిష్ణా నూతన రైల్వే లైన్ ను జాతికి అంకితం చేశారు. ఈ నూతన రైలు మార్గ విభాగం నారాయణపేటలో జిల్లా ని నూతన ప్రాంతాలను మొదటిసారిగా రైల్వే మ్యాప్‌లోకి తీసుకువస్తుంది. హైదరాబాద్ ( కాచిగూడ ) – రాయచూర్ – హైదరాబాద్ ( కాచిగూడ ) మధ్య కొత్త రైలు సర్వీసు తెలంగాణలోని హైదరాబాద్, రంగారెడ్డి , మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లాలను కర్ణాటకలోని రాయచూర్ జిల్లాతో కలుపుతుంది. ఈ సేవ మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాల్లోని అనేక కొత్త ప్రాంతాలకు మొదటిసారిగా రైలు అనుసంధాన్ని అందిస్తుంది. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, కార్మికులు మరియు ప్రాంతంలోని స్థానిక చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుంది.

# ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించేది "జగనన్న ఆరోగ్య సురక్ష"

పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించేది "జగనన్న ఆరోగ్య సురక్ష'' అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా 5000 మంది స్పెషలైజేషన్ డాక్టర్లతో ప్రజలకు ఆరోగ్యం పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు 7 రకాల పరీక్షలు ,105 రకాల మందులు ఇస్తారని తెలిపారు ప్రభుత్వం వైద్యం మీద కోట రూపాయల ఖర్చు చేస్తుందని తెలిపారు జగనన్న ఆరోగ్య సురక్ష 45 రోజులు పాటు జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలలో దీర్ఘ కాలికే వ్యాధులు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ ద్వారా పెద్ద హాస్పిటల్స్ లో వైద్యం చేపిస్తారని అయ్యే ఖర్చు ఆరు బీసీ ద్వారా ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు ఆరోగ్య సమస్యలపై పూర్తిగా వైద్యం అందిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో పట్టణాల్లోనూ అర్బన్ హెల్త్ సెంటర్లో క్యాంపులు ఏర్పాటు చేస్తామని 45 రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు ప్రభుత్వ హాస్పిటల్ పై నమ్మకం కుదిరే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో 53,400 మంది వైద్య శాఖలో ఉద్యోగాలు ఇచ్చామని 4324 మంది స్పెషల్ డాక్టర్లు నియమించామని 200475 మంది ఎంబిబిఎస్ డాక్టర్లు నియమించామని తెలిపారు రాష్ట్ర చరిత్రలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో వైద్య రంగానికి పెద్దపీట వేశామని తెలిపారు ఏరియా వైద్యశాలలో 35 మంది డాక్టర్లను వందమంది సిబ్బందిని నియమించామని తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ఎలుకల కరిచే చిన్నపిల్లలు చనిపోయాడని అన్నాడు గతంలో ఆరోగ్యశ్రీ కింద 1100 మంది వైద్యం చేయించుకునే వారని ఇప్పుడు 58,000 మంది ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు నాడు నేడు ద్వారా పిహెచ్సి సెంటర్లు వైద్య సేవలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు గతంలో చంద్రబాబు హయాంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు వాళ్ల పార్టీ నాయకులకే కట్టబెట్టారని ఇప్పుడు జగనన్న ప్రభుత్వంలో 107 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు గతంలో చాలా తక్కువ ఎంబిబిఎస్ సీట్లు ఇచ్చే వారిని ఇప్పుడు 735 సీట్లు ఎంబిబిఎస్ కు 1766 పిజికి సీట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో కంటే జగన్ ప్రభుత్వంలో పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్లోనే పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు సుమారు 11640 మంది ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్నారని తెలిపారు గుండె జబ్బు కలవారికి సెమీ థెరపీ ఇంజక్షన్ 40 వేల రూపాయలతో ప్రభుత్వం ఉచితంగా గుండె జబ్బు కలవారికి అందిస్తున్నట్లు తెలిపారు చంద్రబాబు ప్రభుత్వంలో దోపిడి తప్ప అభివృద్ధి లేదని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..

## స్వచ్ఛ భారత్ కార్యక్రమం





ప్రజా పాలన న్యూస్ .వెదురు కుప్పం మండలం బొమ్మయ్యపల్లి పంచాయతీ సచివాలయం పరిధిలో ఈరోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు తో కలిసి బొమ్మయ్యపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య కలసి ఈ కార్యక్రమం చేపట్టారు పలు గ్రామాలలో వెళ్లి సందర్శించి కార్మికులతో శుభ్రం చేశారు. అదేవిధంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పూర్తిగా ఎంతో అభివృద్ధి చెందిందని హామీ ఉపాధి పథకం కింద ఎంతోమంది ఉపాధి పొంది అన్ని విధాలుగా లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమాజం పట్ల సేవా దృక్పథంతో మెలగాలి: కుమార్



ప్రజాపాలన న్యూస్ .వెదురు కుప్పం మండలం బొమ్మయ్యపల్లి పంచాయతీ నందు ఈరోజు ప్రజల పట్ల సేవా దృక్పథంతో మెలగాలని బొమ్మయపల్లి గ్రామానికి చెందిన కుమార్ తెలిపారు ఆదివారం వెదురు కుప్పం మండలం బొమ్మయ్య పల్లి పంచాయతీ దేవళం పేట బొమ్మయ్యపల్లి గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం గా ప్రజలు గ్రామ పెద్దలు కూర్చునే సౌకర్యంగా బెంచ్ లు ఏర్పాటు చేశారు ఇలా బెంచులు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో సమస్యలను రాష్ట్ర సమస్యలను అలాగే మంచి చెడులను ఆ బెంచ్ ల పైన కూర్చొని చర్చించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది ఒకరి హావభావాలను మరొకరు తెలుసుకొని అందరూ కలిసిమెలిసి సేవా దృక్పథంతో ఉంటారని ఈ బెంచ్ లో ఏర్పాటు చేయడం అనే ముఖ్య ఉద్దేశమని బొమ్మయపల్లి గ్రామానికి చెందిన జగన్నాథ రెడ్డి కుమారుడు కుమార్ తెలిపారు గతంలో పెద్దలు గ్రామంలో రచ్చబండ ఉండేవని ఆ రచ్చబండలో ఇప్పుడు కరువయ్యాయని దీనివల్ల ప్రజలతో ఒకరికొకరు సేవాభావాలు దూరమయ్యాయని ఆ సేవా భావాలు మళ్లీ రావాలని ఉద్దేశంతో ఇలా బెంచ్ లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఇప్పటివరకు సుమారు 50000 రూపాయలు విలువ చేసే బెంచీలు ఏర్పాటు చేశామని ఇంకా పలు గ్రామాలకు ఇలాంటివి ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బొమ్మయ్య పల్లి సర్పంచ్ గోవింద్ గ్రామస్తులు పాల్గొన్నారు...

## ఘనంగా గణేష ఊరేగింపు ఉత్సవం




తిరుపతి జిల్లా, పాకాల మండలం, అక్టోబర్ 01 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండల కేంద్రంలోని పాత పోస్టాఫీసు వద్ద ఏర్పాటు చేసిన వినాయక స్వామిని యువత ఘనంగా ఊరేగించారు. ఆదివారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పుర వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. తమ ఇంటి ముందుకు వచ్చిన స్వామివారికి హారతులు పట్టి భక్తిశ్రద్ధలతో స్వామివారిని వేడుకున్నారు. అలాగే మాధ్యహ్నం సుమారు 500ల మందికి సుంకర శేఖర్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి వద్ద ఏర్పాటు చేసిన 16 కేజీల లడ్డూని రూ.27.501లకు ధామోదరం భాను వేలం ద్వారా దక్కించుకున్నారు. నేంద్రగుంట సమీపంలోని చెరువులో స్వామివారిని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్, నజీర్, పండు, నాని, మోహన్, ప్రవీణ్. వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు నుంచి విడుదల కావాలని శ్రీ నేల దానమ్మ గంగమ్మ ఆలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, అక్టోబర్ 01 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, వెుుగరాల పంచాయతీ శ్రీ నేల దానమ్మ గంగమ్మ ఆలయంలో గ్రామ పొంగళ్ళు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం పలికారు. నాయకులు, గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ నేల దానమ్మ గంగమ్మ ఆలయానికి సుధా రెడ్డి చేరుకున్నారు. ఆలయ పెద్దలు, గ్రామస్తులు, టిడిపి నాయకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పులివర్తి సుధా రెడ్డి మంగళ వాయిద్యాలతో, అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నుండి విడుదల కావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ పెద్దలు గ్రామస్తులు సుధా రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పాకాల మండలం అధ్యక్షులు బోయపాటి నాగరాజు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ, ఎక్స్ జడ్పిటిసి కనుమూరి సురేష్ చౌదరి కృష్ణాపురం గ్రామ పెద్దలు ఆనంద్ చౌదరి, ఎక్స్ ఎంపీటీసీ దొరస్వామి నాయుడు, రాజేంద్రప్రసాద్, నాగమల్లేశ్వరరావు, వాసు యూత్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరసన దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి పితాని




నరసాపురం, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 21వ రోజు ఆదివారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి కేసుల్లో జైలు పాలై బెయిల్ పై వచ్చి ముఖ్యమంత్రి అయిన జగన్ తన అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులకు అవినీతి మరకలు అంటించి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దుర్మార్గ చర్య అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి జగన్ కు తగిన బుద్ధి చెప్పనున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, గునిశెట్టి సత్యనారాయణ ,సంకు భాస్కర్ నాయుడు, జక్కం వెంకటరెడ్డి, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, గుబ్బల నాగరాజు, కొల్లు పెద్దిరాజు, భూపతి నరేష్, బళ్ళ శ్రీను, భోగిరెడ్డి ముత్యం, నందా రామకృష్ణ, పాల రాంబాబు, కాగిత వెంకటేశ్వరరావు, ఘంటసాల బాలాజీ, పలువురు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడును విడుదల కోరుతూ 22 రోజులుగా నిరాహార దీక్షలు




జగ్గయ్యపేట అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల కాలంలో సిఐ డి అరెస్టు చేసిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా శ్రేణులు బగ్గుమన్నాయి అరెస్ట్ అక్రమమని ఆయన నువెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ని రాహార దీక్షలు చేస్తున్నారు అదే క్రమంలో పట్టణ పరి ధిలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఆధ్వర్యంలో 22 రోజు లుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఆదే క్రమంలో ఆదివారం రోజు కూడా తెదేపా నాయకులు కార్యకర్త లు దీక్షలో పాల్గొన్నారుమండల తెలుగుదేశం పార్టీ అ ధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో, గౌరవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కా ర్యకర్తలు నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి ఎన్టీ ఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ ర ఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాత య్య కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. ఈ కా ర్యక్రమంలో దీక్షకు సంఘీభావంగా నెట్టెం శివరామ్, శ్రీరాం సాయి ప్రసాద్ ,శ్రీరాం చిన్నబాబు మేక వెంకటే శ్వర్లు, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, యా నాల గోపీచంద్, గుత్తా సురేష్, గద్దె రాజ్యలక్ష్మి, మారే పల్లి శౌరి, కటికల అనిల్, మాలెంపాటి సురేష్, గుత్తా పార్థసారథి,రాటకొండ శేషగిరిరావు, రాటకొండ విజేశ్వ ర రావు, మెడక కోటేశ్వరరావు, కసుకుర్తి రాజేష్, కోట గిరి సుధాకర్, బొందిలి బాలాజీ సింగ్, పసల రమేష్ బాబు,పాల్గొని సంఘీభావం తెలిపారు.

## రాష్ట్రంలో హింసాత్మక పరిపాలన కొనసాగుతోంది: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడును విడుదల కోరుతూ పట్టణ పరిధిలో 19 రోజులుగా రిలే నిరాహార దీక్షలు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో చేపట్టారు అదేక్రమంలో ఆదివారం రోజు కూడా రిలే నిరాహార దీక్ష చేపట్టారుచందర్లపాడు మండలం తుర్లపాడు, ముప్పాళ్ల, కొత్త కంచెల, వీరులపాడు మండలం నం దలూరు,తాటిగుమ్మిగ్రామాల తెదేపా నేతలకు జన సేన నేతలు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే సౌమ్య దండలను వేసి దీక్షను ప్రారంభింపజేసి వారి దీక్షకు సంఘీభావం తెలియజేశారు ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూఅన్యాయాలు,అ క్రమా లు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్నారు

## స్వచ్ఛత- మన బాధ్యత




సత్తెనపల్లి : ప్రజాపాలన :పరిసరాల పరిశుభ్రత ,పారిశుధ్యం మెరుగుదల నిరంతర ప్రక్రియని , స్వచ్ఛత- మన అందరి బాధ్యతని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏరియా వైద్యశాలలో జరిగిన స్వచ్ఛతా హై సేవ కార్యక్రమంలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైద్యశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను ఆయన స్వయంగా తొలగించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలచే శ్రమదానం చేయించి, పారిశుధ్యం మెరుగుపరిచారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఒకరోజు వేడుక కార్యక్రమంలా కాకుండా నిరంతరం దీనిని కొనసాగించాలన్నారు. మన చుట్టూ వాతావరణం శుభ్రంగా ఉంటే ఆరోగ్యం మెరుగుపడుతుందని, వైద్యశాల స్వచ్ఛతగా ఉంటే మరికొందరికి స్ఫూర్తినిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తుందని ఆయన వివరించారు. వైద్యశాలలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్, పట్టణ ,రూరల్ మాండలాల పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు, అర్ ఎం ఓ శోభారాణి, కొత్త రామకృష్ణ, అచ్యుత శివప్రసాద్ ,చిలక జైపాల్, హాస్పిటల్ స్టాప్, పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## మిరియాల గణేష్‌కు రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి. )విద్యుత్ షాక్ తో మృతి చెందిన మిరియాల గణేష్ (11) కుటుంబానికి 2లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .నరసరావుపేట పట్టణంలోనే కోట సెంటర్ వంగవీటి రంగా విగ్రహం వద్ద ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన మిరియాల గణేష్ (11) కుటుంబాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి పరామర్శించారు. అనంతరం మృతి చెందిన మిరియాల గణేష్ కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనలు మేరకు కాకుమాను బజార్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో 2,00,000 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని డా??గోపిరెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మిరియాల గణేష్ (11) కుటుంబ సభ్యులకు ఇంటి స్థలం కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుడా చైర్మన్ గారు, 1వ వార్డ్ ఇంచార్జిలు, మరియు వడ్డెర సంఘం పెద్దలు, కాకుమాను బజార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట నియోజకవర్గంలో డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో 19వ రోజు చేరిన నిరాహార దీక్షలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట . అక్టోబర్ 1( ప్రజా పాలన ప్రతినిధి. )నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో 19వ రోజు రిలే నిరాహార దీక్ష. చేపట్టారు. ఆదివారం నిరాహార దీక్షలో సంఖ్యలు వేసుకుని వినూత్న రీతిలో దీక్ష కొనసాగించారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూదీక్షలో కూర్చున్న.వారికిపూలమాల వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి డా" చదలవాడ అరవింద బాబు వినూత్నంగా చేతులకు సంకెళ్లు వేసుకొని దీక్షలో కూర్చున్న తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నిరంకుశ పాలన జరుగుతుందని అన్నారు చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా హర్షి చేశారని అన్నారు శనివారం సాయంత్రం ఏడు గంటల ఐదు నిమిషాలకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టామని ఆ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ నెం 06 కావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 19వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నరసరావుపేట పట్టణ క్లస్టర్. యూనిట్. బూత్ కన్వీనర్. మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు .

# పరిసరాల పరిశుభ్రత మనందరి కనీస బాధ్యత: ఒమ్మి రఘురామ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, మన ఇళ్ళు, మన పరిసరాలు, మన వీధి, మన ఊరు పరిశుభ్రంగా ఉంచు కోవడం ద్వారా దేశ శుభ్రత, స్వచ్ఛత సాధ్యమై ఆరోగ్యవంతమైన సమాజం తయారు అవుతుందని. వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు,కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ లిఒమ్మి రఘురామ్‌లి అన్నారు. ఈరోజు జగ్గంపేట గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈరోజు స్వచ్ఛతా హీ సేవా అభియాన్ కార్యక్రమం ఉదయం 10 గంటలకు జగ్గంపేట పంచాయితీ కార్యాలయం నుండి ప్రారంభమై జగ్గంపేట మెయిన్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, జగ్గంపేట అండర్ పాస్ బ్రిడ్జ్ క్రింద శుభ్రం చేసి శ్రమదానం చేశారు. అలానే జగ్గంపేట కాకినాడ రోడ్ నుండి పంచాయితీ కార్యాలయం వరకు రోడ్లు ఊడ్చి శ్రమదానం ఒక గంట పాటు చేసి, పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యత తెలియజేసారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుచుకోవాలని, రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు,మార్కెట్‌లు,బస్టాండ్‌లు తదితర ప్రదేశాలు పరిశుభ్రతకు అందరూ కృషిచేయాలని అన్నారు. గాంధీజీ కలలు కన్న పరిసరాల పరిశుభ్రత సంకల్ప స్ఫూర్తి తోనే స్వచ్ఛ భారత్ కార్యక్రమం రూపు దిద్దుకుంది అన్నారు. ఈ సంకల్పం సత్ఫలితాలు ఇవ్వాలి అంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత క్రమశిక్షణతో బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎక్కడ చెత్త వేయాలో అక్కడే వేయాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని,చేతి సంచుల వాడకం పెంచాలని కోరారు.పంచాయితీ ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు తీసుకొని,ప్రజలు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పంచాయితీ ద్వారా మెయిన్ రోడ్డు లో చెత్త వేసే స్థలాలు నిర్దేశించి, చెత్త తొట్టెలు ఏర్పాటు చేస్తే చాలా వరకు పరిశుభ్రత కాపడవచ్చు అని సూచించారు. డ్రైన్లలో చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీడీఓ వసంత కుమార్, ఉప సర్పంచ్ బండారు రాజా, ఈఓ పి ఆర్ డి కొండలరావు, ఈఓ గణేషుబాబు, ఎంపీటీసీలు చెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీను,ఆకుల శ్రీధర్, పంచాయితీ వార్డు మెంబర్లు చిట్టిమాని సత్యనారాయణ, బట్టు శ్రీను, కాకి సాయి, నీలపల్లి అప్పారావు,దత్తి శ్రీను,పల్లా రాము,తలారి చిన్ని, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అరాచకానికి యుద్ధం



పల్నాడు జిల్లా . నరసరావుపేట. అక్టోబర్ 1( ప్రజా పాలన ప్రతినిధి.): టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నరసరావుపేట పట్టణం 6వ వార్డు బాబా పేట నందు పర్యటించి ఇంటింటికి తిరిగి బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేసిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు . ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ బాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ కేసులు సైతం లెక్కచేయకుండా సాఫ్ట్ వేరు ఉద్యోగుల సైతం ముందుకు కదలారు అన్నారు చంద్రబాబు కృషితో లక్షలాదిమంది విద్యార్థులకు ఐటీ ఉద్యోగాలు లభించాయి స్కిల్ డెవలప్మెంట్లో శిక్షణ పొంది ఐటీ ఉద్యోగం చేస్తున్నారు అని తెలియజేశారు ఈరోజు ముస్లిం మైనారిటీలు కూడా అన్ని రంగాల్లోను ఆర్థికంగానూఅభివృద్ధి చెందారు అంటే చంద్రబాబు కృషి అన్నారు. జగన్ కు ఓటు వేసినందుకు ప్రజలు చెప్పులతో కొట్టుకుంటున్నారు నమ్ముకున్న వాళ్ళను కూడా నిలువునా ముంచేశాడు ఈ జగన్ రెడ్డి 2024 లో జగన్ జైలుకు బాబు సీఎం పదవి ఇది ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జి ,యూనిట్ ఇన్చార్జి, బూత్ఇంచార్జి ,పాల్గొన్నారు.

# నేడు కొవ్వలి నరసాపురం రాక



నరసాపురం, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అమెరికా నుండి సోమవారం నరసాపురం చేరుకోనున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు నియోజవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని, తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించినందుకు నిరసనగా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొంటారని, రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును ములాఖత్ లో కలిసి తమ సంఘీభావం తెలియజేస్తారని రామ్మోహన్ నాయుడు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# రైతులందరికీ శాశ్వత భూహక్కు పత్రాలు..

**నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఐ.ఏ.ఎస్.**





పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.)అసాధ్యమని గత ప్రభుత్వాలు చేతులెత్తేసిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. దాదాపు 100 సంవత్సరాల తరువాత దేశంలోనే తొలిసారిగా చేపట్టిన సమగ్ర భూ-రీసర్వేలో భాగంగా అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ప్రతి కమతానికి నెంబర్ ఇవ్వనున్నట్లు "వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్క- భూరక్ష" (రీ-సర్వే) పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారు ఐఏఎస్ మరియు నరసరావుపేట ఆర్టీవో శేషి రెడ్డి పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం లోని నరసరావుపేట మండలం కేతముక్కల అగ్రహారం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ హక్కు పత్రాలను 410 మంది లబ్ధిదారులకు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా రైతులకు అందజేశారు.

**రైతులకు ఎంతో ఉపయోగం..**

ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వివాదాలన్నింటికి చెక్ పెట్టాలన్నదే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని. భూమి కలిగిన ప్రతీ ఒక్కరికీ శాశ్వత హక్కుదారు ఇచ్చేలా పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. హద్దు రాళ్లు కూడా పాతి రైతులకు భూహక్కు పత్రం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. సరైన వ్యవస్థ లేక పోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని.. ఆ పరిస్థితులు మార్చాలని ప్రభుత్వం అడుగులు వేస్తోందని డాక్టర్ గోపిరెడ్డి గారు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80% నుంచి 90% సివిల్ కేసులు భూములకు సంబంధించినవే ఉన్నాయని.. అయితే రికార్డులు సరిగా లేకపోవడం, మ్యూటేషన్ సరిగా లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ పథకం అమలు వల్ల సివిల్ వివాదాలు చెక్ పెట్టవచ్చని భావించి ప్రభుత్వం అడుగులు ముందుకేస్తుందని డా.గోపిరెడ్డి తెలిపారు..

**అత్యాధునిక సాంకేతికత..**


డ్రోన్లు, కంటిన్యూయస్లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్లతోపాటుగా జీఎన్ఎస్ఎస్ రోవర్స్ వంటి అత్యాధునిక సర్వే సాంకేతికతలను ఉపయోగించి ఈ సమగ్ర రీసర్వేని దేశంలోనే మొదటిగా ఆంధ్రప్రదేశ్ ప్రారంభించింది. భూహక్కు పత్రం అందించడం ద్వారా భూ యజమానులకు హక్కు భద్రత కల్పించడం, 5 సెంమీ లేదా అంతకంటే తక్కువ కచ్చితత్వంతో జియో-రిఫరెన్స్ కోఆర్డినేట్‌ల ఆధారంగా భూ రక్ష సర్వే రాళ్లను నాటడం ద్వారా భూమికి భౌతిక భద్రత కల్పించడం ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాలు. ప్రతి భూ కమతానికి విడిగా అక్షాంశ, రేఖాంశాలు, విశిష్ట గుర్తింపు సంఖ్య, సమగ్రంగా భూవివరాలు తెలిపే క్యూఆర్ కోడ్‌తో కూడిన భూకమత పటం భూ యజమానులకు జారీ చేస్తామని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారు తెలిపారు..

**ఇక పై శాశ్వత భూ హక్కు..**

సింగిల్ విండో పద్ధతిలో ప్రతి ఆస్తికీ ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం జారీ చేసే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. భూ లావాదేవీలు, బ్యాంకు రుణాలు ఇక పై సులభం అవుతాయని ప్రభుత్వం చెబుతుంది. ప్రతి భూకమతానికి ఉచితంగా భూరక్ష హద్దు రాళ్ళు ఇవ్వటంతోపాటుగా, డూప్లికేట్ రిజిస్ట్రేషన్లకు ఇక చెక్ పెడతామని వెల్లడించింది. నకిలీ పత్రాలకు ఇక తావులేదు భూ యజమానికి తెలియకుండా రికార్డుల్లో ఎలాంటి మార్పులు వీలుపడదని, భూ లావాదేవీల ఆధారంగానే భూ రికార్డుల్లో మార్పులు, అవసరమైన చోట సబ్ డివిజన్ మార్పులు చేసిన తర్వాతే రిజిస్ట్రేషన్లు ఉంటాయని. సర్వే ప్రతి అడుగులో భూ యజమానుల భాగస్వామ్యం చేయటం, మండల మొబైల్ మెజిస్ట్రేట్ బృందాల ద్వారా అభ్యంతరాల పరిష్కారం తొలిసారిగా గ్రామ కంఠాల్లోని స్థిరాస్తుల సర్వే, యాజమాన్య ధృవీకరణ పత్రాల జారీ చేస్తామని నరసరావుపేట ఆర్టీవో శేషి రెడ్డి గారు తెలిపారు.. అదేవిధంగా శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా ఏ యజమానికైనా తన స్థలం వేరే ఒకరు ఆక్రమించుకోవడానికి వీలు లేకుండా ఈ సర్వే చేసినట్టు తెలిపారు. ఈ బృహత్తర కార్యం వెనుక అధికారులు, స్థానిక నాయకులు, రైతులు అందరి సమిష్టి కృషి వల్ల సాధ్యమైందని అన్నారు. అనంతరం కేతముక్కల అగ్రహారం గ్రామ విలేజ్ సర్వేర్ కి, గ్రామ విఆర్ఓకి నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఐఏఎస్ మరియు నరసరావుపేట ఆర్టీవో శేషి రెడ్డి గారు సన్మానంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట ఆర్డీవో శేషి రెడ్డి , మండల తహసీల్దార్ రమణ నాయక్ , గ్రామ సచివాలయ సిబ్బంది మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల ఎంపీపీ జడ్పిటిసి వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, మహిళలు, రైతు తదితరులు పాల్గొన్నారు..

## చీకటి ఒప్పందం చేసుకొని చంద్రబాబు కోట్ల రూపాయలు దోచుకున్నాడు..

**నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): చీకటి ఒప్పందం చేసుకొని చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కీములు కోట్ల రూపాయలు దోచుకున్నాడని నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విలేకరులతో డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న చంద్రబాబుని తెలుగుదేశం నాయకులు సింపతి కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు నిజంగా చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు సిమన్స కంపెనీతో కంపెనీతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు అసలు ఆ కంపెనీ లేదని అన్నారు నిజంగా చంద్రబాబు తప్పు చేయకపోతే చంద్రబాబు పీ.ఎస్ శ్రీనివాసులు,, గంటా సుబ్బారావును, మనోజ్ను ఎందుకు దేశం దాటిచ్చాడని అన్నారు నేను తప్పు చేయను నిప్పులాంటి వాడినట్టు ప్రచారం చేసుకున్న చంద్రబాబు 371 కోట్లు ఏ విధంగా దోచుకున్నాడు తెలపారని అన్నారు సాక్షాలు బలంగా ఉండటం వలన చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయలేదని అన్నారు ప్రాథమిక సాక్షాలతో సిఐడి కేసు నమోదు చేసిందని చంద్రబాబు లోకేష్ ముద్దాయిలని అన్నారు రింగ్ రోడ్ లో కూడా 120 కోట్ల రూపాయల దోచుకున్నారని తెలిపారు కేవలం చంద్రబాబు పై సింపతీ కోసం రకరకాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేసిన బిజెపి కార్యకర్తలు నాయకులు





నందిగామ అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి నరేంద్ర మోడీ పిలుపు నేపథ్యంలో స్వచ్ఛభారత్ కార్యక్ర మం లో భాగంగా ఆదివారం పట్టణ పరిధిలోని గాంధీ సెం టర్ వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు రోడ్లను శుభ్రం చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రు దీనితో పాటు పల్లగిరి గట్టు వద్ద శ్రీ కనకదుర్గఅమ్మ వారి దేవస్థానం నందు క్లీనింగ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య కే దార్నాథ్ శర్మ ముఖపాటి నరసింహారావు పులిపాటి సత్యనారాయణ వినుకొండ నవీన్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## భవ్యశ్రీ కి మద్దతుగా కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన జై భీమ్ యూత్ సభ్యులు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జై భీమ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాయి అంబేద్కర్ విగ్రహం వద్ద భవ్య శ్రీ పటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో మౌనవ్రతం చేసి నివాళులర్పించడం జరిగింది. జాతీయ దళిత ఐక్య సమైక్య జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో జరిగిన ఘటన 16 ఏళ్ల అమ్మాయిని నలుగురు వ్యక్తులు మానభంగం చేసి గుండు కొట్టి కళ్ళు పీకేసి, ఎక్కడైతే నిజం తెలిసిపోతుందని ఉరివేసి బావిలో పడ వేయడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న పోలీస్ అధికారులు ఇటువంటి వాటిపై నిమ్మకు నీరెత్తినట్టు చలనం లేకుండా ఉండడం చాలా విడ్డూరం అనిపిస్తుందని భవ్య శ్రీ మరణించి ఇన్ని రోజులైనా స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయకపోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని ప్రపంచంలో సృష్టికి స్త్రీ కారణమైతే అలాంటి స్త్రీని మన భారతదేశంలో గౌరవించకుండా మానభంగాలు చేయడం చాలా దారుణమని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే దిశ చట్టం అమలు చేసిన దాన్ని పరిగణం తీసుకోవట్లేదని, ఎవరైతే నిందితులు ఉన్నారో వారినినడిరోడ్డుపై ఉరి తీయాలని ఆయన తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జై భీమ్ యువజన సేవా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

